క్లుప్తంగా

బీజేపీ మీర్‌పేట క్లస్టర్‌-1 కమిటీ ఎన్నిక


ఇంద్రావత్ రవినాయక్, ప్రధాన కార్యదర్శి

మీర్‌పేట: బీజేపీ మీర్‌పేట మున్సిపల్ క్లస్టర్‌-1 నూతన కమిటీని పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్ ఆదివారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా బి.ప్రవీణ్, ఎస్. వెంకట్‌రెడ్డి, పి.రాజు, తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రావత్ రవినాయక్, కార్యదర్శులుగా హరితారెడ్డి, జ్యోతికిషోర్, దేవేందర్, వేణుగోపాల్‌రెడ్డి, కోశాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులుగా కే.గోపాల్, ఏ.అనిల్, రవీందర్‌గౌడ్, నగేశ్‌యాదవ్, బొల్లుదాస్ జంగాల, రాజుయాదవ్, ప్రభాకర్‌చారి, సుదర్శన్ ముదిరాజ్, కే.వెంకటేశ్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ రవినాయక్ మాట్లాడుతూ.. మీర్‌పేటలో పార్టీ పటిష్టతకు తమవంతు కృషి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కలిసికట్టుగా పనిచేస్తామన్నారు.

సమస్యలపై విద్యార్థులకు అవగాహన

శంషాబాద్ రూరల్: మండలంలోని రామంజాపూర్‌లో ఆదివారం కమ్యూనిటీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో సాంఘిక సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం కమ్యూనిటీ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులు గ్రామీణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించారు. విద్యా ప్రాముఖ్యత, బాలికా విద్య, గర్భిణులకు పోషకాహార విలువలను నాటిక ప్రదర్శనతో వివరించారు. మద్యపానం, ధూమపానంతో కలిగే అనర్థాలను తెలియజేశారు. మన ఆరోగ్యం-మన బాధ్యత అనే నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

పదవీ విరమణ


విజయలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

మలక్‌పేట: పేద పిల్లల విద్యాభివృద్ధి, అభ్యున్నతికి ప్రధానోపాధ్యాయురాలు ఎం. విజయలక్ష్మి ఎంతో కృషి చేశారని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన మలక్‌పేట హెచ్‌ఎం విజయలక్ష్మి పదవీ విమరణ అభినందన సభలో ఆయన హాజరై మాట్లాడారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, హెచ్‌ఎంగా నిబద్ధతతో అందించిన సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, అంజనేశ్వర్‌రావు, నరసరాజు, శ్రీవాణి, ప్రద్యుమ్నరెడ్డి పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం


నూతన సభ్యులను సత్కరిస్తున్న చంద్రమోహన్‌రెడ్డి

హస్తినాపురం: కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో సీనియర్ సిటిజన్స్ భాగస్వాములు కావాలని అగ్రికల్చర్‌కాలనీ నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్‌కాలనీలో నిర్వహించిన కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమాశం నిర్వహించి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా సింగిరెడ్డి నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ శాస్త్రీ, కోశాధికారి సంతోష్, ఉపాధ్యక్షుడిగా రఘునందన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా రాజశేఖర్‌రెడ్డి, సభ్యులుగా బి.కృష్ణయ్య ప్రమాణ స్వీకారం చేశారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

మొయినాబాద్‌రూరల్: ఇంజినీరింగ్ పట్టాలు పొందిన విద్యార్థులు ఉద్యోగాలతో పాటు సమాజ సేవలో పాలుపంచుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్‌వెంకటేశ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్ సమీపంలో గల విద్యాజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల 23వ గ్రాడ్యుయేషన్ డేను కళాశాల చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిథిగా శ్రీరామ్‌వెంకటేశ్ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య పూర్తి చేసిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ పద్మజ, సీనియర్ అకాడమిక్ అధికారి జి.శ్రీలత, సీనియర్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వెంకటాచలం, సత్యనారాయణ, హెచ్‌ఓడీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


హుడాకాంప్లెక్స్: అమ్మవారికి పూజలు చేస్తున్న నాయకులు


బడంగ్‌పేట్: బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మేయర్ పారిజాత

వైభవం.. బోనాల ఉత్సవం

హుడాకాంప్లెక్స్: మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో జరిగిన బోనాల ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లు, పోతురాజుల నృత్యాల మధ్య భక్తులు బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, జంగారెడ్డి, ఇమ్రాన్‌అలీ, సంతోష్, కళ్యాణ్‌యాదవ్, యూనిస్, భార్గవ్‌గౌడ్, సుశీల పాల్గొన్నారు.

నైవేద్యం సమర్పించి.. మొక్కులు చెల్లించి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ, గుర్రంగూడ, కుర్మల్‌గూడ గ్రామాలతో పాటు పలు కాలనీల్లో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లు, పోతురాజుల నృత్యాల మధ్య భక్తులు బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గుర్రంగూడలో నిర్వహించిన ఉత్సవాల్లో మాజీ మేయర్ చిగురింత పారిజాతరెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, దిండు శ్రీనివాస్‌గౌడ్, గడ్డం లింగారెడ్డి, జెల్ల రమేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బొద్రమోని మధు, జంపయ్య, ఐలమ్మ, భక్తులు పాల్గొన్నారు.


మీర్‌పేట: ఓల్డ్ విలేజ్‌లో బోనాల ఊరేగింపు

మీర్‌పేట: మీర్‌పేట ఓల్డ్ విలేజ్, జిల్లెలగూడల్లో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లిలో..

పహాడీషరీఫ్: జల్‌పల్లిలో ఆదివారం బోనాల ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల చిందుల నడుమ గ్రామస్తులందరూ బోనాలను తీసుకెళ్లి పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.


పహాడీషరీఫ్: జల్‌పల్లిలో బోనాల ఊరేగింపు

పర్యావరణ పరిరక్షణకు కృషి

మాజీ కార్పొరేటర్ అనిల్‌యాదవ్

మీర్‌పేట: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని మీర్‌పేట మాజీ కార్పొరేటర్ అనిల్‌యాదవ్ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా ఆదివారం 16వ డివిజన్ తిరుమలనగర్ కాలనీలోని హరిహర క్షేత్రం వద్ద జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ అనితతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు వారు పూల మొక్కలను అందజేశారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌ఓ సుధీర్, హరిహర క్షేత్రం దేవాలయ కమిటీ సభ్యులు డి.వాసుప్రసాద్, ఎస్.శివకుమార్, రమణరాజు, రామకృష్ణ, ప్రభు లింగం, హేమాచలం, సత్యనారాయణ, కవిత, నాగలక్ష్మీ, నివేధిత, గౌరీశ్రీ, శ్రీదేవి, కాలనీవాసులు ఉన్నారు.


కాలనీవాసులకు పూల మొక్కలు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ అనిల్‌యాదవ్

సినారె పాటలు సందేశాత్మకంగా ఉంటాయి

నాగోలు: జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి. నారాయణరెడ్డి పాటలు సందేశాత్మకంగా ఉంటాయని సినీ గాయని రూపాకుల నాగేశ్వరి అన్నారు. కొత్తపేట డివిజన్ న్యూనాగోల్ సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో స్వరఝరి కల్చరల్ అసోసియేషన్ సహకారంతో డాక్టర్ సి. నారాయణరెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆదివారం సి. నారాయణరెడ్డి రాసిన పాటలతో కూడిన ఒక సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పాల్గొన్న నాగేశ్వరి మాట్లాడుతూ.. సి. నారాయణరెడ్డి విద్యారంగం, పాలనా పరంగా ఎన్నో పదువులు నిర్వర్తించారన్నారు. తెలుగు చలన చిత్ర రంగంలో అతను రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయిని గుర్తు చేశారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం మహిళలు సంజీవ రాణి, కలవతే, లలిత, వసంత, భానుమతి నాగేశ్వరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొమరాజు జ్ఞానాకుమార్, నూకల ప్రభాకర్, తథా హనుమంత రావు అమరేశ్వర్ రావు, రాంగోపాల్, మల్లికార్జునుడు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలను విడుదల చేయాలి

నాగోలు: విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు విజ్ఞప్తి చేశారు. నాగోలులో ఏర్పాటు సమావేశంలో ఆయన బొడ్డుపల్లి కృష్ణ, చింతకింది కుమారస్వామిలో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తయినా విద్యా వ్యవస్థకు ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిలు ఉండటం వల్ల కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దీంతో పైచదువులకు వెళ్లడం కష్టతరంగా మారిందన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు చేయాల్సిన వారు కూడా ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నారని గత ప్రభుత్వం బకాయిలు తీర్చలేక అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని కనీసం ఈ ప్రభుత్వమైనా నిధులు విడుదల చేస్తారనుకుంటే ఆశలు అడియాశలు చేస్తున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు కళాశాల, పాఠశాలలో సీటు దొరికే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని ప్రభుత్వ కళాశాలకు గురుకుల కళాశాలకు సొంత భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

వానొస్తే వరద.. ఆగితే బురద!

- ముంపునకు గురవుతున్న కాలనీలు
- బురదమయంగా రహదారులు

దిల్‌సుఖ్‌నగర్: తరచూ కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాలు మునకకు గురవుతున్నాయి. వరద నీరు పారేందుకు సరైన నాలాలు లేక డ్రైనేజీలు పొంగి రోడ్లపై మురుగు ఏరులై పారుతోంది. భారీ వర్షం వచ్చిందంటే కాలనీలు, బస్తీవాసుల్లో కంటిమీద కునుకు కరవవుతోంది. ప్రతి వర్షాకాలంలో మలక్‌పేట్‌జోన్ పరిధిలోని చాలా కాలనీలు నీట మునుగుతాయి. గత మూడు దశాబ్దాలుగా ఈ సమస్యల వేధిస్తున్నా పరిష్కరించే నాథులే లేరని ఆయా ప్రాంతాల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం వచ్చినప్పుడు టెలిఫోన్ కాలనీ, ఆర్‌కేపురం, సరినగర్, ఓల్డ్‌మలక్‌పేట్, సింగరేణికాలనీ, అక్బర్‌బాగ్, అజంపుర పరిధిలోని కాలనీల్లో మోకాళ్ల లోతు నీరు నిస్తుంది. ముంపునకు గురైనప్పుడు హడావుడిగా అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి పరామర్శించి ఫొటోలకు ఫోజులిచ్చి వెళ్లిపోతున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి చొరవ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బురదలోనే కాలనీలు..

ఎల్‌బీనగర్: వర్షాకాలం వచ్చిందంటే ఎల్‌బీనగర్ శివారు కాలనీవాసులకు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన దుస్థితి నెలకొంటోంది. ఎప్పుడు తమ ఇళ్లలోకి వర్షం నీరు వస్తోందోనని భయాందోళనకు గురవుతుంటారు. వర్షం కురిసి ఆగిపోయినప్పుడు కాలనీల్లో సరైన రోడ్లు లేకపోవడంతో దారంతా బురదమమంగా మారుతాయి. దీంతో ఆ దారిమీదుగా నడిచేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాలనీలవాసులు వాపోతున్నారు. వర్షం తగ్గి ఆగినా బురద సమస్య మాత్రం రోజుల తరబడి వేధిస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు.

పెరుగుతున్న డెంగీ కేసులు..

కాలనీల్లో వర్షం నీరు నిలుస్తుండంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఆయా ప్రాంతాల్లో నిలిచిన నీటిని తొలగించాల్సిన మన్సూన్ బృందాలు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే అధికారుల లెక్కల ప్రకారం మూడు సర్కిళ్ల పరిధిల్లో 50కి పైగా డెంగీ కేసులు నమోదైనట్లు సమాచారం.


అక్బర్‌బాగ్‌లోని కాలనీలో పొంగుతున్న డ్రైనేజీ


బురదగా మారిన బృందావన్ మేడోస్‌కాలనీ రహదారి

ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరం

మీర్‌పేట: మీర్‌పేటలోని టీఆర్‌ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, వివేకానంద ఉత్సవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కళాశాలలో బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో మహిళలకు కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ అక్కి మాధవి మాట్లాడుతూ.. దాదాపు 90 మంది మహిళలకు మెమోగ్రామ్ అల్ట్రాసౌండ్ ఎక్స్‌రే స్కానింగ్ వంటి ఖర్చులతో కూడుకున్న అధునాతన పరీక్షలను ఉచితంగా నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముగ్గురు సీనియర్ వైద్యులు, ఒక రేడియాలజిస్ట్‌తో పాటు 150 మంది వైద్య సిబ్బంది పాల్గొని పరీక్షలు చేశారని, మహిళలకు ఎంతగానో ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు. శిబిరంలో వివేకానంద ఉత్సవ సమితి సభ్యులు రేణుక, శుభాంగిని, స్వరాజ్యలక్ష్మీ, పురుషోత్తం, డాక్టర్లు నిహారిక, శ్రవణకుమారి, సిమ్రన్, రవిశంకర్ కృష్ణప్రసాద్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న వైద్యులు, కళాశాల సిబ్బంది

ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీల ఎన్నిక

కందుకూరు: మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పిట్టల పాండుముదిరాజ్ ఆధ్వర్యంలో ఆ సంఘానికి సంబంధించి ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించారు. ఆకులమైలారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా భాషమోని మల్లేష్‌ముదిరాజ్, యూత్ అధ్యక్షుడిగా అనేమోని నరహరి, ప్రధాన కార్యదర్శులుగా కొర్మి శ్రీకాంత్, శ్రీనివాస్‌ను ఎన్నుకున్నామన్నారు. బేగంపేట గ్రామశాఖ అధ్యక్షుడిగా పల్లె శ్రీనివాస్‌ముదిరాజ్, యూత్ అధ్యక్షుడిగా ఆకుల రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పూలగాజుల నర్సింహ, ఉపాధ్యక్షుడిగా పూలగాజుల సుధాకర్‌ను ఎన్నుకున్నామన్నారు. తిమ్మాపూర్ కమిటీ అధ్యక్షుడిగా సన్నిళ్ల వెంకటేశ్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా అరిగె వీరాస్వామి, ఉపాధ్యక్షుడిగా అంబటి వెంకటేశ్, యూత్ అధ్యక్షుడిగా జక్కుల సాయి, తిమ్మాపూర్ చెరువు సంఘం అధ్యక్షుడిగా అరిగె రాఘవేందర్‌ను ఎన్నుకున్నామన్నారు. మీర్‌ఖాన్‌పేట కమిటీ అధ్యక్షులుగా కాకి రవీందర్ ముదిరాజ్, బేగరికంచె ఢిల్లీ సురేందర్‌ముదిరాజ్, యూత్ అధ్యక్షుడిగా ఢిల్లీ మహేందర్‌ముదిరాజ్‌లను ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల కార్యదర్శులు కొర్వి సురేందర్‌ముదిరాజ్, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు కాకి మధుసూదన్‌ముదిరాజ్, మండల మత్స్యకార సంఘం అధ్యక్షుడు పూలగాజుల లింగంముదిరాజ్, ఉపాధ్యక్షులు నల్లి సుదర్శన్, అనేమోని హరికృష్ణ, కోశాధికారి సన్నిళ్ల వెంకటేశ్, సోషల్ మీడియా అధ్యక్షుడు సన్నిళ్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.


ఆకులమైలారంలో ఎన్నుకున్న కమిటీతో సంఘం నాయకులు

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

శంషాబాద్: ప్రభుత్వ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ విభాగ్ హాస్టల్ కన్వీనర్ శ్రీకాంత్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ సంక్షేమ గృహాల్లో నెలకొన్న సమస్యలను ఆదివారం పరిశీలించారు. వసతి గృహాల్లో విద్యార్థులు మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటి సమస్య కూడా అధికంగా ఉందని విద్యార్థులు చెప్పినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఏబీవీపీ నాయకులు అఖిల్, తిరుపతి, జై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా తరగతులు

చైతన్యపురి: రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఆర్టీసీ హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ సిటీ డిపోలో ఆరురోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగిసింది. మోటారు వాహన చట్టాలు, చట్టపరమైన అంశాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించామని రీజనల్ మేనేజర్ సుధాపరిమళ తెలిపారు. వివిధ డిపోలకు చెందిన 144 మంది డ్రైవర్లు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ రాజశేఖర్, ట్రాఫిక్ సీఐ అశోక్, బేగంపేట టీటీఐ, డాక్టర్లు, మానసిక నిపుణులు, లీగల్ ఆఫీసర్లు, ఎంవీఐలు శిక్షణా కార్యక్రమంలో పాల్గొని డ్రైవర్లకు సూచనలు చేసి సర్టిఫికెట్లు అందజేశారన్నారు.

రహదారి ‘విస్తరణ’ పూర్తయ్యేనా?

- అధ్వానంగా మారిన రాళ్లగూడ రహదారి
- మొత్తం 3.4 కిలోమీటర్ల మేర విస్తరణ
- నత్తనడక సాగుతున్న పనులు
- వాహనదారులకు తప్పని నరకయాతన
- అధికారుల తీరుపై సర్వత్రా నిరసన

శంషాబాద్: శంషాబాద్ నుంచి షాబాద్ వైపు వెళ్లే రాళ్లగూడ రహదారి అధ్వానంగా మారింది. రహదారిని విస్తరిస్తున్న కారణంగా గడచిన ఏడాదిగా రోడ్డు మరమ్మతులు పూర్తిగా నిలిపివేశారు. దీంతో ఆ రహదారి కాస్తా గుంతలమయమై అధ్వానంగా తయారైంది. విస్తరణ పనులను ప్రారంభించిన హెచ్‌ఆర్‌డీసీ ఇటీవల మళ్లీ నిలిపివేయడంతో రహదారి విసర్తరణ ఎప్పటికి పూర్తవుతుందో..? అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

ఏం జరిగిందంటే...

శంషాబాద్ పట్టణంలోని బస్టాండ్ నుంచి ఒయాసిస్ స్కూల్ వరకు మొత్తం 4 నాలుగు కిలోమీటర్ల రహదారి విస్తరణ పనులను ఏడాది కిందట రెండు ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్‌ఆర్‌డీసీతో పాటు ఆర్‌అండ్‌బీ నుంచి టెండర్లు దాఖలై పనులు అప్పగించారు. అయితే ఒకే రోడ్డును రెండు సంస్థలు పనులు అప్పగించడం వివాదాస్పదంగా మారింది. దానిని పరిష్కరించేందుకు కొన్ని మాసాలు గడిచింది. ఎట్టకేలకు బస్టాండ్ నుంచి పద్మావతి ఫంక్షన్ హాల్ వరకు 3.4 కిలో మీటర్ల మేర రహదారిని విస్తరించేందుకు హెచ్‌ఆర్‌డీసీకి ఆమోదం లభించింది. వివాదాల పరిష్కారానికి కొన్ని నెలల సమయంపోగా ఇటీవల పద్మావతి ఫంక్షన్ హాల్ వైపు నుంచి రోడ్డును విస్తరించే పనులు హెచ్‌ఆర్‌డీసీ మొదలు పెట్టినట్లే పెట్టి వెంటనే నిలిపివేసింది.

ఓఆర్‌ఆర్ వరకు..

బస్టాండ్ నుంచి ఓఆర్‌ఆర్ వరకు ఎనభై ఫీట్ల వెడల్పులో రహదారిని విస్తరించనున్నారు. ఓఆర్‌ఆర్ నుంచి ఒయాసిస్ సమీపం వరకు రహదారిని వంద ఫీట్ల మేర విస్తరించనున్నారు. పట్టణంలో పాక్షికంగా కొంత మేరకు ఆస్తినష్టం ఉన్నా పద్మావతి ఫంక్షన్ హాల్ తర్వాత కొంత ఖాళీస్థలం విస్తరణలో కోల్పోనుంది. వీటికి సంబంధించిన నోటీసులను ఇప్పటికే జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.


అధ్వానంగా తయారైన రాళ్లగూడ రహదారి

మరమ్మతులు లేవు..

సంవత్సరకాలంగా వర్షాలు ఇతరత్రా కారణాలతో ఈ రహదారి మొత్తం గుంతలు పడి అస్తవ్యస్తంగా.. అధ్వానంగా తయారైంది. విస్తరణ కారణంగా కనీస మరమ్మతులు కూడా నిలిపివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇకనైనా సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి రహదారి విస్తరణ పనులను యుద్ధప్రాతిపదిక పూర్తిచేసి రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

త్వరలోనే ప్రారంభిస్తాం

కొన్ని సమస్యల పరిష్కారం కారణంగా పనుల ప్రారంభం ఆలస్యం అయింది. విస్తరణ పనులు ఇప్పటికే మొదలు పెట్టినా అత్యవసర పనుల కారణంగా ఇక్కడ పనులు నిలిచిపోయాయి. వర్షాలు నిలిచిపోయిన వెంటనే విస్తరణ పనులను పునఃప్రాంభిస్తాం. వేగవంతంగా పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం. – విక్రమ్, డీఈ, హెచ్‌ఆర్‌డీసీ

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386